

5 లో

## ఆలోచింపజేసిన అస్తికలు నాటిక

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 27, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ వీపీ గౌతమ్





**ఖమ్మం కలెక్టరేట్, మే 26, కెరటం న్యూస్**

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికను పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది స్వీకరిస్తున్న పోలింగ్ మెటీరియల్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని, ఆదివారం రాత్రి పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని, సోమవారం నాటి పోలింగ్ మిగతా 2లో..

## ఓట్ల లెక్కింపు అత్యంత కీలకం

- జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

4 లో



## రైతులకు చట్టబద్ధంగా మద్దతు ధర...

- దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 లక్షల ఉద్యోగ ఖాళీలు
- మోడీ , అమిత్ షా ఆందోళనలో ఉన్నారు
- పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చట్టబద్ధంగా రైతులకు కనీస మద్దతు ధరను అందిస్తాం, రైతుల కష్టానికి తగిన ఫలితం రాబోయే రోజుల్లో దక్కనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని మొగ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భట్టి విక్రమార్క పలు సమావేశంలో ప్రసంగించారు. దేశంలో వరి, పత్తి, చెరకు మిగతా 2లో..



## నేను ఏ ప్రభుత్వంలో ఉన్నా రైతు కోసమే పని చేస్తా...

- మంత్రి తుమ్మల

4 లో




## తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి

- నిబంధనలు పాటించని విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

3 లో

# పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి





(మొదటిపేజీ తరువాయి..)

కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 7.30 గంటల కల్లా పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో జంబో బాక్సుల సీలింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. జంబో బాక్సు ఖాళీగా ఉన్నట్లు చూపించి, అడ్రస్ ట్యాగ్ చేయాలని, బాక్స్ మూతపెట్టి 2 తాళాలు వేసి, స్టిక్కర్ చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రంలో 800 ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు ఉంటే, 2 ఓటింగ్ కాంపార్టుమెంట్లు ఏర్పాటుచేసుకోవాలని ఆయన తెలిపారు. బాక్సుల సీలింగ్ పై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఓటు సీక్రెసి కి విఘాతం కల్గకూడదని ఆయన తెలిపారు. బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులతో ఎన్నికల నిర్వహణ కావున, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఓటర్ ని ఫ్రిస్కింగ్ చేసి, తనిఖీల పిదప అనుమతించాలని ఆయన అన్నారు. జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలు 40 లోకేషన్లలో ఏర్పాటుచేశామన్నారు. 50676 మంది పురుష, 33199 మంది మహిళా, 4 గురు ట్రాన్సజెండర్లు, మొత్తం 83879 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. రిజర్వ్ తో కలుపుకుని 129 బ్యాలెట్ బాక్సులు ఎన్నికలకు సిద్ధం చేసినట్లు, 142 మంది పివోలు, 142 మంది ఏపీవోలు, 284 మంది ఓపివోలు పోలింగ్ విధులకు నియమించినట్లు, 15 సెక్టార్ల ఏర్పాటుచేసి, 15 మంది సెక్టార్ అధికారులు నియామకం చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ పిదప ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రిసిప్షన్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సులు వస్తాయని, అక్కడి నుండి కౌంటింగ్ కొరకు నల్గొండకు ఆర్టీసీ డిజిటి వాహనాల్లో ఎస్కార్ట్ పోలీస్ బందోబస్తుతో చేరుకుంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె. శ్రీరామ్, మదన్ గోపాల్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** జర్నలిస్టులకు ప్రముఖ హోమియో వైద్యులు పరికిపండ్ల అశోక్ ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో టియూడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ప్రారంభించారు. అనంతరం రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జర్నలిస్టు సోదరులకు ఈ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్‌గా తాను జనం కోసం జనరల్ బోగీలు కావాలన్న డిమాండ్‌తో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జర్నలిస్టులకు హోమియో మందులను పంపిణీ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర రావు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ కోశాధికారి నామా పురుషోత్తం, జర్నలిస్టు నాయుకులు మేడి రమేష్, పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్, మధులత తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాత రమా బాయి, గాయని బెల్లి లలితల వర్ధంతి

**ఖమ్మం టౌన్, మే 26, కెరటం న్యూస్:** ప్రపంచ మేధావిగా ప్రసిద్ధిగాంచి , భారత దేశ రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ వ్యాప్తంగా సుపరిచితుడైన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి , తెలంగాణ ప్రజల అస్తిత్వానికి ప్రతీక వంటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు తన గళం తో మలి దశ ఉద్యమం లో కీలక పాత్ర పోషించి , అమరురాలైనా గాయని బెల్లి లలిత వర్ధంతి కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం నగరంలోని వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాత రమాబాయి , చెల్లి బెల్లి లలిత ల జీవితాలు సామాజిక నేపధ్యం వేరైనప్పటికీ ... వారి నిబద్ధత , అంకిత భావం నేటి మహిళలకు స్ఫూర్తి దాయకం , ఆదర్శనీయమని ప్రకటనలో పేర్కొన్నారు. ఇరువురి వర్ధంతి కార్యక్రమానికి మహిళలు , మహిళా సంఘాల బాధ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులకు చట్టబద్ధంగా మద్దతు ధర...

(మొదటిపేజీ తరువాయి..)

రైతులకు మద్దతు ధర లభించడం లేదు నరేంద్ర మోదీ నల్ల చట్టాలు తెచ్చి వారి ధనాన్ని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారు అని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగులకు అప్రెంటిషిప్ హక్కు కల్పిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తామన్నారు. దేశంలోని పట్టభద్రులు, డిప్లమా చేసిన వారందరికీ ఈ హక్కు ఇవ్వబోతున్నామన్నారు. దేశంలోని పబ్లిక్ ప్రైవేటు సెక్టార్లలో సుమారు 30 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. ఆగస్టు 15 లోపు ఈ ఉద్యోగాలను ఇండియా కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుంది, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలో ఆసుపత్రుల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం అన్నారు. ఒక ఏడాది కాలం పక్కాగా తొలి ఉద్యోగం లభిస్తుంది. ఉచిత శిక్షణ అందుతుందన్నారు. కోట్లాదిమంది నిరుద్యోగులకు ఏడాదికి లక్ష రూపాయల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. నెలకు రూ .8500 వేస్తాం, ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు లభిస్తున్న రోజువారి కూలీలు రూ. 250 నుంచి రూ. 400 కు పెంచుతాం, ఆశ అంగన్వాడి మహిళల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వివరించారు. గత పది సంవత్సరాల కాలంలో మోదీ 25 మందికి సంబంధించిన రూ. 16 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారు. ఆ విధంగా ఆయన 24 ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు సరిపడా డబ్బులను వారికి ఇచ్చారు అని తెలిపారు. బిజెపి ప్రభుత్వం 25 మందిని కుబేరుని చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాదిమంది దేశ ప్రజల్ని లక్షాధికారులని చేస్తుందని భరోసా ఇచ్చారు. మోదీ, అమిత్ షా ఆందోళనలో ఉన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయమని మోదీ అడగడం లేదు. మటన్, మందిర్, మంగళ సూత్రం, మైనార్టీతో లాంటి అంశాలనే ప్రధాని మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ను చూసి బిజెపి భయపడుతుం ది, అందుకే కాంగ్రెస్ నేతల్ని టార్గెట్ చేసి మోదీ విమర్శలు చేస్తున్నా రని తెలిపారు. ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల్లో ఎస్సీ, ఎస్టీలు ఎందరో చెప్పడం లేదు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్ ప్రకారం పోస్టులు ఇస్తాం. మహిళలకు 50 శాతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తాం అన్నారు.

## మల్లన్న గెలుపు నకు సిపిఎం శ్రేణులు కృషి చేయాలి

**● కందునూరి శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** సోమవారం జరగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపునకు సిపిఎం శ్రేణులు, సిపిఎం పార్టీ కి చెందిన పట్టభద్రులైన ఓటర్లు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.దశాబ్దా కాలం పాటు నిరుద్యోగులను అన్ని రకాలుగా మోసం చేసిన బిజెపి, టిఆర్ఎస్ పార్టీ లకు బుద్ధి చెప్పే అవకాశం నిరుద్యోగులకు ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా లభించిందని విద్యావంతులైన నిరుద్యోగులు, ఉద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీ లను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న ను గెలిపించాలని కోరారు. మల్లన్న గెలుపు నకు మండలంలోని సిపిఎం పార్టీ శాఖ ల పరిధి లోని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని కోరారు...

# ఈము రైతులను ఆదుకోవాలి

- కూనంనేనికి ఈము రైతుల వినతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఈము రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈము రైతులు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన - సభ్యులు కూనంనేని సాంబశివరావుకు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈము - రైతులకు సబ్సిడీ అందిస్తుందని తెలంగాణలో కూడా ఈము రైతులకు సబ్సిడీ అందించేలా ప్రభుత్వంతో -మాట్లాడాలని వినతి పత్రంలో కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఈము రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గరికపాటి వెంకట్రావు, శ్రీనివాస్, ఆదినారాయణ, వీరయ్య, పాపిరెడ్డి, భరత్, గోవిందరావు, కృష్ణంరాజు, సత్యనారాయణరెడ్డి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నని భారీ మెజారిటీతో గెలిపించాలి

- కాంగ్రెస్ శ్రేణులకు రాయల పిలుపు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం, నల్లగోండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు కోరారు. పది సంవత్సరాలు పాలించిన టీఆర్ఎస్, బీజేపీ పాలకులు చేసిందేమీ లేదన్నారు.కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని తెలిపారు.ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అధిష్టానం నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే కొన్ని నెరవేర్చిందన్నారు.ఆగస్టు లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని ఆయన చెప్పారు.ప్రజల పక్షాన చట్ట సభలో గోంతుక వినిపించేందుకు తీన్మార్ మల్లన్న గారిని 2నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు.

# తెలంగాణ రాష్ట్రం లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు
- ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ ఆపాలి
- నిబంధనలు పాటించని విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు






**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం-ఆవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ఫీజుల నియంత్రణకు క్రమబద్ధమైన విధానాన్ని తీసుకురావాలని, అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడటం లక్ష్యంగా పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలు ప్రతి విద్యాసంవత్సరంలో 10% నుండి 30% వరకు ఫీజులను పెంచుతున్నాయనీ, ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న విద్య ఖర్చులను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) తరహాలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ వేయాలన్నారు. ఇంతకు ముందు, పాఠశాలలు తమ ఫీజు నిర్మాణాలను పాలకమండలి ద్వారా నిర్ణయించడానికి అనుమతించారనీ,ఇందులో పాఠశాల అధ్యక్షుడు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది ప్రతినిధి, తల్లిదండ్రులు-ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు జిల్లా విద్యా అధికారి (DEO) నామినేట్ చేసిన పేరెంట్స్ ఉన్నారన్నారు. పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయడం వల్ల తల్లిదండ్రులకు ఎంతో కొంత ఉపశమనం కలుగుతుందనీ, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో మరింత పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఫీజులు ఉండేలా కోరారు. దేశం వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమల్లో ఉందని అన్నారు. ఎల్ కెజీ ఫీజులు 50 వేల నుండి లక్ష రూపాయల దాకా ఉన్నాయనీ, ఇంటర్నేషనల్ పాఠశాలల పేరుతో నర్సరీ చదివే విద్యార్థుల నుండి 4లక్షల రూపాయలు వసూళ్లు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 10,700 పైచిలుకు కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ఉండగా, వీటిలో దాదాపు 32 లక్షల మంది చదువుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరుగుతోంది. గత సంవత్సరం ఫీజు కంటే 25 నుంచి 50 శాతం వరకు ఫీజులు ప్రైవేట్ సూళ్లు పెంచుతున్నాయి. స్కూళ్ల స్థాయి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫీజులు పెంచుతున్నారు. ఆఖరికి పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు రేటు పెట్టి అమ్ముతున్నారు. నిజానికి స్కూళ్ల పరిధిలో ఇవి అమ్మకూడదనే ప్రభుత్వ నిబంధన ఉన్నా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కొన్ని సూళ్లకు మౌలిక సదుపాయాలు లేకపోయినా అధికారులు అనుమతులు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై 2017 మార్చ్ నెలలో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసిందనీ, ఆ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని స్కూళ్లలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందనీ, అందులో ఏటా 10 శాతం ఫీజు పెంచుకోవచ్చని ప్రతిపాదించిందనీ,అయితే ఫీజుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచాలని సూచించిందన్నారు. స్కూల్ ఫీజుల పెంపును నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయించిందన్నారు. 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో 11 మంది మంత్రులతో ఫీజు నియంత్రణకు విధివిధానాలు రూపొందించేందుకు ఉప సంఘాన్ని నియమించిందనీ, ఈ కమిటీ కూడా ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్‌లో 10 శాతానికి మించి ఫీజు పెంచడానికి వీలులేదని సిఫారసులు చేసిందన్నారు. వీటిపై ప్రత్యేక చట్టం చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. కానీ ఆ ప్రయత్నం జరగలేదన్నారు.ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వ పెద్దలు పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. వాస్తవానికి ఏ విద్యా సంస్థనైనా ట్రస్ట్ పేరిట నడపాలనీ,దానికి ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయాలనీ, అయితే కార్పొరేట్ పాఠశాలల్లో నామమాత్రంగా గవర్నమెంట్ బాడీ చూపిస్తున్నా, అధికారం మొత్తం యాజమాన్యం చేతుల్లో ఉంటోందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణలో ఉండేటట్టు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, పిడిఎస్యు కార్యదర్శి మస్తాన్, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మెరుగు రమణ, రాజు ,సరళ, సంగీత, సాయిశేషు, నాగరాజు, శివ,రామకృష్ణ తల్లిదండ్రులు అసోసియేషన్ బాధ్యులు, టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపిద్దాం..

- రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి అన్నారు ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న మహిళ పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఆమె వెంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు ఉన్నారు.

# నేను ఏ ప్రభుత్వంలో ఉన్నా రైతు కోసమే పనిచేస్తా...

● మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నేను ఏ ప్రభుత్వంలో ఉన్నా రైతాంగం కోసం పని చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం రఘునాథ పాలెం మండలం బాలపేటలో పామాయిల్ రైతులకు పామాయిల్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వాల్లో తాను ప్రజాప్రతినిధి గా ఉన్నప్పుడు రైతుల పక్షాన నిలబడిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు గోదావరి జలాలను అందించేందుకు పనులు వేగంగా సాగుతున్నాయి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ను గోదావరి జలాలతో సస్య శ్యామలం చేయడమే తన రాజకీయ లక్ష్యమ న్నారు. పామాయిల్ వ్యవసాయంతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు



అన్నారు. పామాయిల్ సాగుతో రైతాంగం రాజుగా మార్చాలనేదే తన తపన అని, దాని కోసం పామాయిల్ వ్యవసాయం గురించి అనేక అవగాహ న కార్యక్రమాలు చేపడతామన్నారు. నాడు ఎన్టీఆర్ పామాయిల్ తొలి మొక్క నాటారని గుర్తు చేశారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక లాభాలు పామాయిల్ సాగుతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండేందుకు అనేక కార్యక్రమాలను చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నా రు. తెలంగాణలో ఎక్కడాలేని విధంగా ఖమ్మం జిల్లాలో పామాయిల్ తోటలు అధికంగా సాగు చేసి అధికంగా సాగు చేసి తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని మంత్రి రైతులను కోరారు. గత ప్రభుత్వాల అసమర్థ పాలనతో వ్యవసాయంపై రైతులు నమ్మకం కోల్పోయారన్నారు. దానికి తోడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఇంపోర్ట్ సుంకం తగ్గించడం వల్ల పామాయిల్ గెలల ధరలు తగ్గాయని విమర్శిం చారు. మన దేశం పామాయిల్ దిగుమతుల విలువ ప్రతి ఏడాది లక్ష కోట్ల వరకు ఉందన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులు అంతర పంటగా కోకో, వక్కా, జాజికాయ పంటలు వేసుకుంటే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పామాయిల్ సాగుకు తెలంగాణ భూములు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం పామాయిల్ సాగుపై మక్కువ చూపాలన్నారు. అనంతరం రఘునాథ పాలెంలో పామ్ ఆయిల్ పంటలను సందర్శించారు.

# ఓట్ల లెక్కింపు అత్యంత కీలకం

● జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో లెక్కింపు సిబ్బందికి ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై, లెక్కింపు సిబ్బందికి విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, జూన్ 4న జరిగే లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాల న్నారు. ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గ పరిధిలో ఓట్ల లెక్కింపుకు 8 హాళ్లు సిద్ధం చేసినట్లు, ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒక హాల్ చొప్పున 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ కొరకు లెక్కింపు కొరకు ఒక హాల్ ఏర్పాట్లు చేశామన్నారు. ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటుచేసినట్లు, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లో 355 పోలింగ్



కేంద్రాలు వున్నందున 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బంది సరైన అవగా హనతో సమగ్ర కార్యాచరణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, కౌంటింగ్ ప్రతిదశలోను అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. కంట్రోల్ యూనిట్ ట్యాగ్‌లు పరిశీలించుకోవా లని, ఫారం17-సి లో ఓట్లు, కంట్రోల్ యూనిట్‌లో ఓట్లను సరిచూసుకో వాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో టోటల్, రిజల్ట్ బటన్ లు మాత్రమే వాడాలని, ఏ ఒక్క కంట్రోల్ యూనిట్ లో మెమోరి డిలీట్ చేయడానికి వీలులేదని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలో ఓట్ల లెక్కింపుపై కలెక్టర్ వివరించారు. వివిధ దశల్లో ఎదురయ్యే సమస్యలు, వాటిని పరిష్కరించే విధానాన్ని ఆయన వివరించారు. కౌంటింగ్ హాల్ లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకో వాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో రో ఇన్‌చార్జిల పాత్ర కీలక మన్నారు. డేటాను సరైన



విధంగా పట్టిక రూపంలో పొందుపర చడంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా రౌండ్ల వారీ ఫలితాలు వెల్లడించాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది విధులు, నిబంధనలు, కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్లు, ఇవిఎం ఓట్ల లెక్కించే విధానం, టేబుళ్ల ఏర్పాటు, చెల్లని ఓట్లు, చెల్లినవి గుర్తించడం, వాటిని వేరు చేయడం, ఫలితాల నివేదిక సిద్ధం చేయడం, బోర్డుపై వెల్లడించడం, అవసరమైన పత్రాలను పూర్తి చేయడం, తిరిగి ఇవిఎం లను సీల్ చేయడం, స్ట్రాంగ్ రూంకి తరలించడం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ నోడల్ అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, శిక్షణ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మామిడి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా సారధి నగర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆఫీసులో అధికారి అంజనేస్వామి ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మరియు లోపాలు జరగకుండా బ్యాలెట్ రూపంలో నిర్వహించిన ఎన్నికలలో ఆడహక్ కమిటీ కోసం రెండు ప్యానల్స్ ముందుకు రాగా బొమ్మకంటి సైదులు , మామిడి వెంకటేశ్వర్లు పోటీ చేయగా 113 మంది ఓటు వేయగా అత్యధిగా మెజార్టీతో మామిడి వెంకటేశ్వర్లు ప్యానల్ గెలుపొందారు. 113 మంది కలిసి 11 మందిని ప్రమోటర్ లుగా ఎన్నుకోగా దీనిలో నుండి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన ఆడహక్ కమిటీ జిల్లా చీప్ ప్రమోటర్గా మామిడి వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా చీఫ్ ప్రమోటర్గా ఎన్నికైన మామిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... గత 5 సంవత్సరాలుగా సహకార సంఘానికి కమిటీ లేని లోటు తీరిందన్నారు . జిల్లాలో మత్స్య కారుల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి మరియు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు . మళ్లీ ఎన్నికలు జరిగే వరకు ఈ కమిటీ కొనసాగనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రమోటర్లు జె.కృష్ణ, మల్లయ్య, శ్రీనివాసరావు, సతీష్, వీరబాబు, రేణుక, ఐలయ్య , నాగయ్య, వెంకటేశ్వర్లు, యంప్రభాకర్ రావులు ఖమ్మం జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన ఆడహక్ కమిటీ జిల్లా చీప్ ప్రమోటర్ మామిడి వెంకటేశ్వర్లు ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు . సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# పెట్రోల్ బంకుల్లో రీడింగ్ పై శ్రద్ధ పెట్టండి



**కొత్తగూడెం, కెరటం న్యూస్:** వినియోగదారులు పెట్రోల్, డీజిల్ పోయించుకునేటపుడు తప్పనిసరిగా మీటర్ రీడింగ్ జీరో ఉన్నదా లేదా పరిశీలించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కె. మనోహర్ తెలిపారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ లో గల శ్రీనివాస్ ఫిల్లింగ్ స్టేషన్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు పెట్రోల్ లేదా డీజిల్ పోయించుకునేటప్పుడు మీటర్ జీరో ఉన్నదా లేదా అన్నది సమగ్రంగా పరిశీలన చేయాలని తెలిపారు. ఆదివారం ఒక వాహనదారుడికి రీడింగ్ జీరో చేయకుండా పెట్రోల్ పోసినందున తక్కువ వచ్చినట్లు ఫిర్యాదు వచ్చిందని, తనిఖీ చేసి పరిశీలించామని ఆయన పేర్కొన్నారు. తన పరిశీలనలో పెట్రోల్, డీజిల్ సక్రమంగానే జరుగుతున్నట్లు



తేలిందని అన్నారు. కేవలం పెట్రోల్ పోసేటప్పుడు మీటర్ జీరో చేయకపోవడం వల్ల వినియోగదా రునికి తక్కువ పెట్రోల్ వచ్చిందని, అందువల్ల కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆలోచింపజేసిన అస్తికలు నాటిక







ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్: ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు నెలనెలా వెన్నెల 82వ నెల కార్యక్రమం లో ప్రదర్శించిన అస్తికలు నాటిక ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాళ్ల పాపారావు మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నటువంటి కార్యనిర్వాహకులను అభినంది స్తున్నానని వారి కృషిలో నా నుండి, వారి కుటుంబం వైపు నుండి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఆత్మీయ అతిథి బయన్న బాబు యూఎస్ఏ మాట్లాడుతూ డిజిటల్ మీడియా, సోషల్ మీడియా కళాకారులకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తున్న అంతరించిపోతున్న నాటక రంగ కళను మన ఖమ్మం ప్రేక్షకులు ఇంత మంచిగా ప్రోత్సహిస్తున్నందుకు నాకెంతో సంతోషాన్ని కలిగిస్తున్నదని, దీనికి ప్రేక్షకుల ప్రోత్సాహకం మరియు



ఆదరిస్తున్న కళా పోషకుల ఔదార్యం ఎంతో అభినందనీయమైనదని కొనియాడారు, మా సంస్థ వైపు నుండి ప్రతి సంవత్సరం ఒక నెల కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మరో అతిథి హరినాధ బాబు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడమనేది ఈ సమాజం యొక్క బాధ్యత అని కళాకారులు ఈ సమాజంలోని అనేక భిన్నమైన అంశాలను వివిధ రూపాలుగా మన ముందుంచేటటువంటి సరస్వతీ పుత్రులని వారిని ఆదరించటం మనందరి బాధ్యతని అందుకు నా వంతు సహాయం నేను చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లిపోలా శ్రీనివాసరావు కుటుంబక శ్రీకృష్ణ ప్రసాద్ కాలా బద్రీనాథ్ వివేక్ సూర్య కృష్ణ శ్రీలత మరియు నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, డాక్టర్ నాగబత్తిని రవి, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణ, నందిగామ కృష్ణ, కార్యక్రమం వ్యాఖ్యాత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక అల





కొత్తగూడెం, కెరటం న్యూస్: వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం ( డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదివారం పరిశీలించారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను మరియు పంపిణీ కేంద్రంలో ఏర్పాటులను పరిశీలించిన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పరికరాలు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను, వాటికి అమర్చిన ట్రాకింగ్ పరికరాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వర్ష సూచనలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించాడు. బ్యాలెట్ పెట్టెలా రవాణాకు పటిష్టమైన భద్రత కల్పించాలని తెలిపారు. రేపు పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కూడా ఇక్కడే ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 252 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, సోమవారం జరిగే శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ లో 100% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య,కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం తాసిల్దార్, పుల్లయ్య, డిప్యూటీ తహసిల్దార్, అంజద్ పాషా,ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ధారా ప్రసాద్, రంగా ప్రసాద్, ఎన్ ఐ సి, సుశీల్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పునీత అన్నమ్మ నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం





ఎర్రుపాలెం, కెరటం న్యూస్: ఖమ్మం మేత్రాసనంలోని ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం విచారణలో పునీత అన్నమ్మ గారి పేర నూతన దేవాలయం నిర్మాణం చేయడం జరిగింది, ఈ నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం మే 28 మంగళవారం ఉదయం 9 గంటలకు, ముందుగా ఉదయం 7 గంటలకు అకాండ జపమాల ప్రార్థన ఈ నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవము నకు విచ్చేయుచున్నటువంటి పీఠాధిపతులకు బైక్ ర్యాలీచే మేళ తాళాలతో, కోలాట బృందంతో ,గ్రామ పురవీధుల్లో పీఠాధిపతులను గొప్ప ఊరేగింపు తదనంతరం ఈ దేవాలయ మును ఆశీర్వదించి ప్రతిష్టించడానికి మహా ఘనత వహించిన హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు కార్డినల్ పూల అంతోని, ఖమ్మం పీఠాధిపతులు మహా ఘనత వహించిన సగిలి ప్రకాష్, ఏలూరు పిఠాధిపతులు మరియు విశాఖ అగ్ర పీఠం అపోస్తలి పాలనధికారి మహా ఘనత వహించిన పొలిమేర జయరావు, వరంగల్ పీఠాధిపతులు మహా ఘనత వహించిన ఉడుముల బాల, నల్లగొండ పీఠాధిపతులు మహా ఘనత వహించిన కరణం దమన్ కుమార్, ఖమ్మం విశ్రాంత పీఠాధిపతులు మహా ఘనత వహించిన మైపాన్ పాల్, పునీత అన్నమ్మ గారి నూతన దేవాలయం ప్రతిష్ట ఆశీర్వాదం చేయబోతున్నారు, కావున భక్తులందరూ విచ్చేసి నూతన దేవాలయంలో ప్రార్థనలు చేసుకొని దేవుని ఆశీస్సులు పునీత అన్నమ్మ గారి దీవెనలు పొందుకోవాలని కోరుకుంటూ, తదనంతరం విచ్చేసినటువంటి భక్తులకు వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి ,చిలకమ్మ దంపతులు మరియు వెన్నపూస లక్ష్మారెడ్డి వెంకట నరసమ్మ గార్లచే అన్నదాన కార్యక్రమం నిర్వహణ , 20 సంవత్సరాల యాజక భాగ్యానికై త్రియేక దేవునికి కృతజ్ఞతాంజలులు అర్పిస్తూ ప్రేమతో ఆహ్వానించువారు రెవరెండ్ ఫాదర్ ఐజక్ సురేపల్లి విచారణ గురువులు, సెయింట్ ఆన్స్ సిస్టర్స్, సంఘ పెద్దలు, మరియు దళ సభ్యులు, రక్షణ గిరి యూత్ ,మరియు సంఘస్తులు ఓ ప్రకటనలో విచారణ గురువులు సూరేపల్లి ఐజక్ తెలియజేశారు.

